...
........
........

रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं. ३<br>No. 3<br>సంఖ్య 3 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २५ जून, २००१ / आषाढ, १९२३ शक<br>25th June, 2001 / Ashada, 1923 Saka<br>25 జూన్, 2001 / ఆషాఢ, 1923 శక | खंड १२<br>Vol. 12<br>సంపుటము. 12 |



## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :–

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

### శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసాల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కఛిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ములస్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఆర్య వివాహములను శాసనమాన్యమొనర్చు చట్టము, 1937

(1937 లోని 19వ చట్టము)

ఆర్య సామాజికులలో ప్రచలితమైయున్న అంతర్వివాహములను గుర్తించి వాటి శాసనమాన్యతను గూర్చిన సందేహములను తొలగించుటకైన చట్టము

(14 ఏప్రిల్, 1937)

హిందూవులలోని ఒక వర్గమునకు చెందిన ఆర్య సామాజికులని అనబడువారలు జరుపుకొనుచున్న అంతర్వివాహముల శాసనమాన్యతను గుర్తించి, నిస్సందేహ మొనర్చుట ఉపయుక్తమైనందున ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది:–

1. (1) ఈ చట్టమును ఆర్య వివాహములను శాసనమాన్యమొనర్చు చట్టము, 1937 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము విస్తరణ.

(2) ఇది 1956, నవంబరు 1వ తేదీకి అవ్యవహితపూర్వము భాగము–బి రాజ్యములలో చేరియుండిన రాజ్యక్షేత్రములు మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును, మరియు భారత దేశ పౌరులకు కూడ, వారెచ్చట ఉన్నను, వర్తించును.

2. హిందూ శాసనము యొక్క ఏదేని నిబంధన వాడుక లేక ఆచారము తద్విరుద్ధముగా ఉన్నప్పటికిని, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వముగాని, తరువాత గాని వివాహ సమయమున ఆర్య సామాజికులైన ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వివాహము ఏదియు వారు ఎప్పుడైనను హిందువులలోని భిన్న కులములకు గాని భిన్న ఉపకులములకు గాని చెందియుండిరను కారణమున, లేక వివాహమునకు పూర్వము ఎప్పుడైనను వారిలో ఎవరైనను లేక వారిరువురును హిందూ మతముకాక అన్య మతమునకు చెందియుండిరను కారణమున మాత్రమే శాసనమాన్యము కానిది కారాదు లేక ఎప్పుడైనను శాసనమాన్యము కానిదైయుండినదని భావింపబడరాదు. — ఆర్య సామాజికుల మధ్య జరుగు వివాహములు శాసనమాన్యము కానివైయుండకుండుట.